సాక్షి నిజామాబాద్

గురువారం । 22 । జూన్ । 2023



నోట్‌బుక్కుల పంపిణీ అంతంతే..
జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో నోటు బుక్కుల పంపిణీ అంతంత మాత్రంగానే సాగుతోంది.
- 4లో ▸



సరిహద్దుల్లో చెక్‌పోస్టులు..
బక్రీద్ పండుగ, ఎన్నికల నేపథ్యంలో అంత ర్రాష్ట్ర సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని పోలీసులు నిర్ణయించారు.
- 4లో ▸

గరిష్ఠం/కనిష్ఠం
39.7 /29.9

వాతావరణం
ఉదయం నుంచి ఎండ తీవ్రత ఉంటుంది. మధ్యాహ్నం వడగాలులు వీస్తాయి. ఉక్కపోతగా ఉంటుంది. రాత్రి ఆకాశం నిర్మలంగా ఉంటుంది.

న్యూస్‌రీల్

పీసీసీ అధికార ప్రతినిధులుగా వేణుగోపాల్, ఏబీ శ్రీనివాస్

- ఉత్తర్వులు జారీ చేసిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి


వేణుగోపాల్ యాదవ్


ఏబీ శ్రీనివాస్

సాక్షి ప్రతినిధి, నిజామాబాద్‌: తెలంగాణ పీసీసీ అధికార ప్రతినిధులుగా జిల్లా నుంచి బాస వేణుగోపాల్ యాదవ్, ఏబీ శ్రీనివాస్(చిన్నా) నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. బాల్కొండ నియోజకవర్గంలోని కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్‌కు చెందిన వేణుగోపాల్ యాదవ్ గతంలో తెలంగాణ విశ్వవిద్యాలయం సాధన కమిటీ కన్వీనర్‌గా పనిచేశారు. టీడీపీలో సుదీర్ఘ కాలం పాటు వివిధ పదవుల్లో పనిచేసిన వేణుగోపాల్ రేవంత్‌రెడ్డితో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. కొంతకాలం క్రితం వరకు పీసీసీ సంయుక్త కార్యదర్శిగానూ పనిచేశారు. తాజాగా అధికార ప్రతినిధి పదవి వచ్చిన నేపథ్యంలో 'సాక్షి'తో మాట్లాడారు. ప్రజాసమస్యలపై గళాన్ని మరింతగా వినిపిస్తానన్నారు. అవకాశం కల్పించిన రేవంత్‌రెడ్డి, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్, మాజీ విప్ ఈరవత్రి అనిల్‌లకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఆర్మూర్‌కు చెందిన ఏబీ శ్రీనివాస్(చిన్నా) ఆది నుంచి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నారు. తనకు కల్పించిన ఈ అవకాశంతో ప్రజాసమస్యలను వినిపిస్తానన్నారు.

పడగల్ హెచ్‌ఎంపై మంత్రి ఆగ్రహం

- విచారణ చేపట్టాలని ఆదేశం
- హుటాహుటిన విచారించిన విద్యాశాఖ అధికారులు

నిజామాబాద్ అర్బన్‌: ప్రధానోపాధ్యాయుడిపై మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన విధి నిర్వహణపై తక్షణమే విచారణ చేసి నివేదిక అందజేయాలని కలెక్టర్‌తో పాటు డీఈవోకు ఆదేశాలు జారీ చేశారు. ఆగమేఘాల మీద డీఈవో దుర్గాప్రసాద్ బుధవారం విచారణ చేయించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. వేల్పూర్ మండలం పడగల్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు విజయ్‌కుమార్‌పై సర్పంచ్ రాజ్‌కుమార్ మంత్రికి ఫిర్యాదు చేశారు. ఇటీవల జరిగిన విద్యా దినోత్సవంలో మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఫొటోను ప్రాధాన్యత లేకుండా పెట్టడం, కొన్ని రోజులుగా సర్పంచ్ వ్యవహారంలో ప్రధానోపాధ్యాయుడు వ్యతిరేకంగా రావడం పలు కారణాలు ఉన్నాయి. దీంతో సర్పంచ్ రాజ్‌కుమార్ సంబంధిత హెచ్‌ఎంపై చర్యలు తీసుకుంటారా లేదంటే తానే రాజీనామ చేస్తానంటూ మంత్రి వద్ద విన్నవించుకున్నాడు. దీంతో స్పందించిన మంత్రి ప్రశాంత్‌రెడ్డి కలెక్టర్‌కు ఫోన్‌చేసి సంబంధిత ప్రధానోపాధ్యాయుడిపై విచారణ చేపట్టాలని ఆదేశించారు. దీంతో డీఈవో దుర్గాప్రసాద్ బుధవారం సీఎంవో శ్రీనివాస్‌ను పాఠశాలకు పంపించి విచారణ చేయించారు. నివేదికను కలెక్టర్‌కు అందించారు.

65 మంది గైర్హాజరు



ఖలీల్‌వాడి: ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు బుధవారం 65 మంది గైర్హాజరయ్యారు. డీసీపీ (ఏఆర్) గిరిరాజు ఆధ్వర్యంలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వెరిఫికేషన్ నిర్వహించారు. 610 మంది అభ్యర్థులకు 545 మంది హాజరయ్యారు. పరిపాలన అధికారి (ఏఓ) శ్రీనివాస్, ఆఫీస్ సూపరింటెండెంట్ శంకర్, మక్సూద్ హైమద్, గోవింద్ పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షల్లో తొమ్మిది మంది డిబార్

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో బుధవారం జరిగిన డిగ్రీ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షల్లో 9 మంది విద్యార్థులు డిబార్ అయినట్లు కంట్రోలర్ ఎం అరుణ తెలిపారు. ఉదయం జరిగిన డిగ్రీ 4వ సెమిస్టర్ రెగ్యులర్, 5వ సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలకు 10,605 మంది విద్యార్థులకు 9,717 మంది హాజరు కాగా 888 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడుతూ ఇద్దరు విద్యార్థులు అయినట్లు తెలిపారు. అలాగే మధ్యాహ్నం జరిగిన డిగ్రీ 2వ సెమిస్టర్ రెగ్యులర్, 3వ సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలకు 11,939 మంది విద్యార్థులకు 11,015 మంది పరీక్ష రాశారని పేర్కొన్నారు. ఏడుగురు విద్యార్థులు డిబార్ అయినట్లు తెలిపారు.



నగరంలోని శ్రీరామ గార్డెన్‌లో యోగాసనాలు వేస్తున్న యువతులు



నగరంలోని మున్నూరుకాపు సంఘంలో పతంజలి ఆధ్వర్యంలో యోగాసనాలు వేస్తున్న ప్రజలు



ఘనంగా యోగా డే

ప్రపంచ యోగా దినోత్సవాన్ని బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. నగరంలో నెహ్రూ యువకేంద్రం, పతంజలి, ఆర్య సమాజ్, వివిధ విద్యా సంస్థలు, జిల్లా కోర్టు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రజలు ఆసనాలు వేశారు. యోగాతో కలిగే లాభాలను వక్తలు వివరించారు. నిత్యం యోగా చేయాలని సూచించారు.

ఫ్లెక్సీ వార్..!

- అధికార పక్షం హామీలపై ప్రతిపక్షాల యుద్ధం
- ఎన్నికల నేపథ్యంలో సరికొత్త పోరు
- మరిన్ని ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్న వైనం
- ఇచ్చిన హామీలు మరిచారంటూ ఫ్లెక్సీల్లో వివరాల ఏర్పాటు

సాక్షి ప్రతినిధి, నిజామాబాద్‌: ఎన్నికలు సమీపిస్తుండడంతో అధికార పార్టీపై విమర్శలు గుప్పించేందుకు విపక్షాలు ప్రతి అవకాశాన్ని వాడుకుంటున్నాయి. అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మొదలు క్షేత్రస్థాయిలో నువ్వానేనా అనే విధంగా పోటాపోటీ నడుస్తోంది. కొన్ని చోట్ల ప్రత్యక్ష పోరాటాలు, ఘర్షణలు సైతం చోటుచేసుకునే పరిస్థితి ఏర్పడుతుంది. అలాగే మీడియా ద్వారా సవాళ్లు, ప్రతి సవాళ్లు విసురుకోవడం పరిపాటిగా మారింది. ఇదిలా ఉండగా గత కొంతకాలంగా సోషల్ మీడియా ద్వారా ఆయా పార్టీల శ్రేణులు, కార్యకర్తలు ప్రచారం చేసుకోవడంతో పాటు ప్రత్యర్థి పార్టీలను విమర్శిస్తున్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది ఎన్నికలు జరుగనుండడంతో క్షేత్రస్థాయి పోరు లో సరికొత్తగా ఫ్లెక్సీల యుద్ధానికి దిగుతున్నారు. తెల్లారేపాటికి పట్టణాలు, గ్రామాల్లో పలుచోట్ల ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల కాలంలో నిజామాబాద్ జిల్లాలో ఈ ఫ్లెక్సీల వార్ రోజురోజుకూ పెరుగుతోంది. నాలుగు నెలల కిందట పసుపు బోర్డు విషయమై ఎంపీ అరవింద్ గురించి బీఆర్‌ఎస్ శ్రేణులు జిల్లాలో పలుచోట్ల ఫ్లెక్సీలు వేశారు. దీంతో బీజేపీ శ్రేణులు జిల్లాలోని అన్ని మండలాల్లో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై భారీ ఎత్తున ఫ్లెక్సీలు వేశారు. ఇది రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. మళ్లీ తాజాగా ఈ ఫ్లెక్సీల వార్ స్పీడందుకుంటోంది. తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యేలు గ్రామాలకు వస్తున్న నేపథ్యంలో మంగళవారం జిల్లాలోని నందిపేట మండలం తల్వేద గ్రామం, మోపాల్ మండలం బాడ్సి గ్రామంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఫ్లెక్సీలు వేశారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో తల్వేదలో వేసిన ఫ్లెక్సీలో హామీలు మరిచిన ఎమ్మెల్యే తమ గ్రామానికి ఎందుకొస్తున్నావంటూ రాశారు. దీంతో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పోలీసు బందోబస్తుతో గ్రామంలో పర్యటించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఎందుకు ఇవ్వలేదంటూ ఒక మహిళ జీవన్‌రెడ్డిని నిలదీసింది. పలు సమస్యలపై గ్రామస్తులు నిలదీశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను పోలీసులు డిలీట్ చేయించడంపై విమర్శలు వస్తున్నాయి. ఇక బాడ్సిలో సైతం ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అయితే ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గ్రామ పర్యటన రద్దయ్యింది.

- మీడియా, సోషల్ మీడియా స్థాయి పోరు ఇప్పుడు ఫ్లెక్సీల వరకు రావడం గమనార్హం. ఈ ఫ్లెక్సీల అంశాలు సైతం మీడియాలో, సోషల్ మీడియాలో వస్తుండడంతో ఈ రకమైన సంస్కృతికి పలువురు ఉత్సాహం చూపిస్తుండడం విశేషం. రానున్న రోజుల్లో ఈ ఫ్లెక్సీల పోరుకు అన్ని పార్టీల శ్రేణులు రంగం సిద్ధం చేసుకుంటుండడం గమనార్హం.



నగరంలో ఎంపీని విమర్శిస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ(ఫైల్)

బాడ్సిలో ప్రతిపక్షాలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ(ఫైల్)

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంపై నగరంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ(ఫైల్)

మద్యం అమ్మకాలపై టార్గెట్!

- గతేడాది కంటే పది శాతం విక్రయాలు పెరగాల్సిందే..
- నిత్యం లక్ష్యానికి అనుగుణంగా డీడీలు చెల్లించాలి
- వైన్‌షాపుల ఓనర్లపై ఎక్సైజ్ అధికారుల ఒత్తిడి



మోర్తాడ్‌: మద్యం అమ్మకాలను పెంచాలని వైన్ షాపుల యజమానులకు ఎక్సైజ్ అధికారులు టార్గెట్ విధించారు. గతేడాది కంటే పది శాతం విక్రయాలు పెరగాలని ఒత్తిడి చేస్తున్నారు. అమ్మకాలు తగ్గితే తాము ఏమి చేయాలని యజమానులు మొరపెట్టుకుంటున్నా.. ఎక్సైజ్ శాఖ మాత్రం టార్గెట్ ప్రకారం కొనుగోళ్లు పూర్తి చేయాలని ఆదేశించడం గమనార్హం. ప్రభుత్వ ఖజానా నింపే ప్రధాన ఆదాయం మద్యమే కావడంతో టార్గెట్‌పై ఉన్నతాధికారులు దృష్టి సారించారు. గత సంవత్సరం కొనుగోళ్ల జాబితా ఆధారంగా ఈసారి పది శాతం అదనంగా లేదా గతంలో మాదిరిగానే మద్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారు. నిజామాబాద్ నగర కార్పొరేషన్‌తో పాటు మున్సిపాలిటీలు, మండల కేంద్రాలు, మేజర్ పంచాయతీల్లో 102 మద్యం దుకాణాలు ఉన్నాయి. ఒక్కో దుకాణం ద్వారా రోజుకు రూ.4లక్షల నుంచి రూ.10లక్షల వరకు మద్యం కొనుగోళ్లు చేపట్టాలని ఎక్సైజ్ శాఖ టార్గెట్‌ను నిర్ణయించింది. 2022 నాటి కొనుగోళ్లపై అదనంగా పదిశాతం మద్యం కొనుగోలు చేయాలని లేదంటే కేసులు తప్పవని వైన్ షాపుల యజమానులను అధికారులు హెచ్చరిస్తున్నారు. నిత్యం లక్ష్యానికి అనుగుణంగా డీడీలు చెల్లించాలని ఆదేశిస్తున్నారు.

జీరో దందా కట్టడి..

మద్యం దుకాణాల నుంచి రిటైల్ అమ్మకాలతో పాటు టోకున బెల్టుషాపులకు కూడా మద్యం అమ్ముతారు. ఈ క్రమంలో జీరో (పొరుగు రాష్ట్రాల నుంచి తెప్పించిన) మద్యం విక్రయిస్తున్నారా అనే సందేహం వ్యక్తమైతుంది. బెల్టుషాపుల్లో మద్యం గోల్‌మాల్ జరిగే అవకాశం ఉండటంతో వాటి నిర్వాహకులను అధికారులు బైండోవర్ చేస్తున్నారు. బెల్టుషాపులను వైన్‌షాపుల యజమానులే నిర్వహిస్తుండగా కేవలం పని చేస్తున్న తమను ఎందుకు బైండోవర్ చేస్తున్నారని కూలీలు ప్రశ్నిస్తున్నారు.

టార్గెట్ పూర్తి చేయాలని ఆదేశాలు ఉన్నాయి

మద్యం దుకాణాల ద్వారా గతంలో మాదిరిగా మద్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని టార్గెట్ ఉంది. బ్రేవరీస్ నుంచి మద్యం కొనుగోళ్లు చేపట్టాలి. ఎక్కడైనా జీరో మద్యం కొనుగోలు చేసి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడితే సహించేది లేదు.

- గుండప్ప, ఎక్సైజ్ సీఐ, మోర్తాడ్

ఉత్సాహంగా ఒలింపిక్ రన్

- జెండా ఊపి ప్రారంభించిన ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే బిగాల

నిజామాబాద్‌నాగారం: ప్రపంచవ్యాప్తంగా ఒలింపిక్ రన్‌కు ఆదరణ పెరుగుతుందని ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా అన్నారు. నగరంలోని ఆర్‌ఆర్ చౌరస్తాలో ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒలింపిక్ రన్‌ను బుధవారం వారు జెండా ఊపి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఈ రన్ ఒలింపిక్ స్ఫూర్తి, ఒలింపిక్ గేమ్స్‌పై అవగాహన పెంచే విధంగా ఉంటుందన్నారు. మేయర్ దండు నీతూకిరణ్, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఈగ సంజీవరెడ్డి, బొబ్బిలి నర్సయ్య, సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, సిర్ప రాజు పాల్గొన్నారు.



ఒలింపిక్ 2కే రన్‌లో పాల్గొన్న ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా

టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో..

టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఒలింపిక్ రన్‌లో పాల్గొన్నారు. కార్యదర్శి శేఖర్, నాయకులు నారాయణరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అర్చకులకు అండగా సీఎం కేసీఆర్

- అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా



అర్చకుడు మకరంద్‌కు ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే బిగాల



నీలకంఠేశ్వర ఆలయంలో గణపతి హోమం చేస్తున్న ఆలయ అర్చకులు

నిజామాబాద్ సిటీ: అర్చకులకు వేతనాలు పెంచి సీఎం కేసీఆర్ అండగా నిలిచారని అర్బన్ ఎమ్మెల్యే గణేశ్ బిగాల అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవాన్ని నిర్వహించారు. నగరంలోని నీలకంఠేశ్వర ఆలయం, సీఎస్ఐ చర్చిలో ఎమ్మెల్యే పూజలు, ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కృషితో ఆలయాలు కొత్త వైభవాన్ని సంతరించుకున్నాయని చెప్పారు. అనంతరం ఆలయంలో ఉత్తమ సేవలందించిన అర్చకులను ఎమ్మెల్యే సన్మానించి, ప్రశంస పత్రాలను అందజేశారు. మేయర్ దండు నీతూకిరణ్, జెడ్పీ చైర్మన్ విఠల్ రావు, నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, బీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు సిర్ప రాజు, కంఠేశ్వర్ ఆలయ కమిటీ చైర్మన్ బిళ్ల మహేష్, ప్రధాన కార్యదర్శి కులాచారి సంతోష్, హరిబాబు, ఈవో వేణు పాల్గొన్నారు.

నారు ఎండుతోంది..

- భూమిలో వేడికి వాడిపోతున్న వరి నారు
- బోర్లతో పారకం చేసినా కనిపించని ఎదుగుదల
- నాట్లు వేసేందుకు భయపడుతున్న రైతులు
- మొక్కజొన్న, సోయా, పసుపు పంటలకూ గడ్డు పరిస్థితి
- వర్షాలు లేక ఆందోళన వ్యక్తం చేస్తున్న కర్షకులు



డొంకేశ్వర్‌లో ఓ రైతు పొలంలో నెర్రలు ఏర్పడి వాడిపోతున్న మక్క



భూమిలో వేడికి ఎండిపోతున్న వరినారు

డొంకేశ్వర్(ఆర్మూర్)/మాక్లూర్‌: నేలను చల్లబరిచే తొలకరి వానలు ముఖం చాటేశాయి. జూన్ నెల పూర్తి కావస్తున్నా చినుకు నేలను తాకడం లేదు. దీంతో ఖరీఫ్ సాగు పనులు నెమ్మదించాయి. ముఖ్యంగా భూమిలో వేడి కారణంగా వరినారుకు ప్రమాదం ఏర్పడింది. బోర్ల సాయంతో నీటిని ఎంత పెట్టినా రంగుమారుతోంది. ఎదుగుదల కనిపించడం లేదు. వేర్లు, కొనలు వాడిపోయి ఎండుముఖం పడుతున్నాయి. నారు చనిపోయి చేతికిరాని ప్రాంతాల్లో మళ్లీ నార్లు పోస్తున్నారు. అయితే, వాతావరణ పరిస్థితులను చూసి రైతులు నాట్లు వేసేందుకు భయపడుతున్నారు. వర్షాలు పడ్డప్పుడే చూద్దామని ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే, మొక్కదశలో ఉన్న మొక్కజొన్న, సోయా, పసుపు పంటలను కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. వీటికి నీరందించినా తీవ్రమైన ఎండలు, వడగాల్పులకు ఆకులు వాడిపోతున్నాయి. పారకం చేసిన కొద్ది గంటలకే నేల పూర్తిగా పొడిబారుతోంది. ఒక్కరోజు అరుపిచ్చినా పొలంలో నెర్రలు ఏర్పడుతున్నాయి. భూమి లోపలి వేడికి విత్తనాలు సైతం ఉడికిపోయి చనిపోయితున్నాయి. అయితే, వర్షాల్లేక వ్యవసాయానికి ఏర్పడిన గడ్డు పరిస్థితులను చూసి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొన్న చేతికొచ్చిన యాసంగి పంటలపై దాడిచేసి తీవ్రంగా నష్టం చేసిన వానలు, ఇప్పుడేమో సమయానికి రాకుండా దెబ్బతీస్తున్నాయని వాపోతున్నారు.

దమ్ము చేసి నారు పోయడంతోనే..

నేల లోపలి భూభాగం చల్లబడాలంటే అది వర్షాలతోనే సాధ్యమవుతుంది. తొలకరి చినుకులతో నేలలో కొంత తేమశాతం కనిపిస్తే నార్లు పోయడానికి, విత్తనాలు విత్తుకోవడానికి అనుకూలంగా ఉంటుంది. కానీ, నేల పొడిగా ఉండగానే రైతులు పొలంలో కొంత భాగాన్ని దమ్ముచేసి అందులో వరినార్లు పోశారు. దీనికి తోడు వర్షాలు రాకపోవడంతో నేలలోని వేడికి నార్లు మాడిపోతున్నాయి. ఇలాంటి సమయంలో దమ్ము చేయకుండా వెదజల్లే పద్ధతిలో నార్లు పోసుకోవాలని వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ఈ ఏడాది వర్షాకాలం సీజన్‌లో 5.13లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతాయని, ఇందులో 4.17 ఎకరాల్లో వరి సాగవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. వర్షాల లేమి కారణంగా వరిసాగు ఇప్పటి వరకు 2శాతం కూడా మించలేదు. బోధన్ డివిజన్‌లోనే నాట్లు ప్రారంభమయ్యాయి. మొక్కజొన్న సాగు సైతం ఐదుశాతం దాటలేదు.

ఇప్పటివరకు సాగైన పంటలు (ఎకరాల్లో)

వరి	7,530	పసుపు	1,915
మక్క	1,968	సోయా	20

నారు పెరుగుతలేదు



మూడెకరాల కోసం బీపీటీ రకం విత్తనాలు కొని ఇరవై రోజుల క్రితం నారు పోసినం. వర్షాల్లేక ఎండల ప్రభావానికి నారు వాడిపోయి రంగుమారుతోంది. ఎంత నీళ్లు పెట్టినా ఎదగడం లేదు. వాతావరణం అనుకూలించక పసుపు, సోయా, మక్క సాగుకు సాహసించడం లేదు. - కృష్ణయాదవ్, యువరైతు, నికాల్‌పూర్

రోగం వస్తే మందులు కొట్టినం



తొమ్మిది బస్తాల బీపీటీ విత్తనాలు చల్లినం. ఎండలకు నారుకు రోగం వచ్చింది. మొగిపురుగు ఆశించింది. వెంటనే మందులు కొట్టినం. పరిస్థితులు చూస్తేంటే నాట్లు వేయాలంటే భయంగా ఉంది. వ్యవసాయాధికారులు సలహాలు, సూచనలు అందించాలి.

- శ్రీనివాస్, రైతు, నికాల్‌పూర్

క్లుప్తంగా

బుక్స్, యూనిఫామ్స్ విక్రయించే బడులపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్అర్బన్: బుక్స్, యూనిఫామ్స్ విక్రయించే ప్రయివేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు బుధవారం డీఈవో దుర్గాప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ.. నగరంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పలు ప్రయివేట్ బడుల్లో బుక్స్, యూనిఫామ్స్‌ను విక్రయిస్తూ, డొనేషన్ ఫీజులను ఇష్టారాజ్యంగ వసూలు చేస్తున్నారన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేక దృష్టిపెట్టి నిబంధలను ఉల్లంఘించే ప్రయివేటు విద్యాంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు గణేష్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్న పాఠశాల ఎదుట బుధవారం విద్యార్థి సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. పాఠశాలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలి

సుభాష్‌నగర్: విద్యాశాఖలో అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి రాజన్న డిమాండ్‌చేశారు. ఈమేరకు బుధవారం కలెక్టరేట్ ఏఓ ప్రశాంత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. రాజన్న మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా డిప్యూటేషన్లు ఇస్తున్నారని, ఇందుకు సంబంధించిన ఫోన్ సంభాషణలు వాట్సాప్‌లో వైరల్ అవుతోందని పేర్కొన్నారు. వెంటనే ఈ ఘటనపై విచారణ జరిపించి, అక్రమాలకు కారకులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. నాయకులు శంతన్ తదితరులు పాల్గొన్నారు.

తెయూ సమస్యలను పరిష్కరించాలి



తెయూ(డిచ్‌పల్లి): తెయూలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, అకడమిక్ వాతావరణాన్ని పెంపొందించే వీసీని నియమించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం వారు తెయూ పరిపాలనా భవనం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. లంచం తీసుకుంటూ పట్టుపడ్డ వీసీ జైలు పాలయ్యాడన్నారు. వీసీ అవినీతికి సహకరించిన వారిని శాశ్వతంగా ఉద్యోగాల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. వర్సిటీలో బోధనను మెరుగుపరచాలని, పీజీ సీట్లు మొత్తం భర్తీ చేయాలన్నారు. నాయకులు సంతోష్, జయంతి, లక్ష్మీనారాయణ, గంగాధర్, అక్షయ్, యశ్వంత్, శివసాయి, ఆకాష్, అశ్విత్, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత

- స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి
- తిమ్మాపూర్ తితిదేలో ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవం




ఆలయంలో సుదర్శన యాగం నిర్వహిస్తున్న స్పీకర్ దంపతులు.. మాట్లాడుతున్న స్పీకర్ పోచారం

బాన్సువాడ: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం బీర్కూ ర్ మండలం తిమ్మాపూర్ తిరుమల తిరుపతి దేవస్థానంలో ఆధ్యాత్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గుడిమెట్ పీఠాధిపతి మహాదేవ్ మహారాజ్, కలెక్టర్ జితేష్ వి పాటిల్‌తో కలిసి స్పీకర్ దంపతులు సుదర్శన యాగం నిర్వ హించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. పవిత్రత కలగాలంటే ఆలయాల శోభ పెరగాలని అన్నారు. రూ.1200 కోట్ల ప్రభుత్వ నిధులతో యా దాద్రి ఆలయాన్ని నిర్మించామని అన్నారు. కులం, మతం ఏదైనా సంస్కారం ప్రధానమని, మనిషిలో మంచి నడవడిక రావాలంటే ఆధ్యాత్మికం చాల అవసరమని అన్నారు. తెలంగాణ వస్తే ఏమి వస్తదని అన్న వారికి దశాబ్ది ఉత్సవాలే జవాబు అని అన్నా రు. తెలంగాణ ఈరోజు దేశానికి ఆదర్శంగా ఉన్నదని, ఇతర రాష్ట్రాల ప్రజలు మన దగ్గరకు వచ్చి చూ సి నేర్చుకుని వెళ్తున్నారన్నారు. 2015లో తిమ్మాపూర్‌లో వెంకటేశ్వర స్వామి ఆలయానికి సీఎం వచ్చినప్పుడు ఆయనకు పరిసరాలు నచ్చి ఆలయ విస్తరణ, వసతులకు ఇప్పటి వరకు రూ.30 కోట్లు మంజురు చేశారని అన్నారు. 2014 నుంచి బాన్సువాడ నియోజకవర్గంలో దేవాలయాలు, మందిరాల అభివృద్ధికి దేవాదాయ శాఖ, స్పెషల్ డెవలప్‌మెంట్ నిధుల ద్వారా రూ.150 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. గతంలో అర్చకులకు రూ. 2 వేలు ఇస్తే సీఎం కేసీఆర్ రూ.10 వేలు ఇస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో 90దేవాలయాల్లోని అర్చకులకు వేతనాలు అందుతున్నాయని అన్నారు. ఆర్డీవో రాజాగౌడ్, శంభూరెడ్డి, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

నోట్‌బుక్కుల పంపిణీ అంతంతే..

- ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు ఉచితంగా అందిస్తామని ప్రభుత్వ ప్రకటన
- ఇప్పటి వరకు జిల్లాలో 25శాతం మాత్రమే సరఫరా

మోర్తాడ్(బాల్కొండ): కమ్మర్‌పల్లి మండలంలోని హాసకొత్తూర్ ఉన్నత పాఠశాలలో 150 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరికి 1,300ల నోటు బుక్కులు అవసరం అని ఉపాధ్యాయులు విద్యాశాఖకు ఇండెంట్ అందించారు. కానీ ఇప్పటివరకు కేవలం 300ల నోటుబుక్కులు మాత్రమే సరఫరా కావడంతో విద్యార్థులకు రెండు, మూడు నోటుబుక్కులు మాత్రమే పంపిణీ చేశారు. దీంతో వారికి సరిపోక ఇబ్బందులు పడుతున్నారు. ఇది జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు ఎదురైన ప్రధాన సమస్య. 2023–24 విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు నోటు బుక్కులను కూడా ఉచితంగానే పంపిణీ చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది. విద్యాహక్కు చట్టం ప్రకారం నోటుబుక్కులను ఉచితంగానే పంపిణి చేయాల్సి ఉన్నా విద్యాశాఖ అలసత్వంతో వాయిదాపడుతూ వచ్చింది.



మోర్తాడ్‌లో నోటుబుక్కులను పంపిణీ చేస్తున్న ఎంపీపీ, సర్పంచ్ తదితరులు (ఫైల్)

జిల్లాకు 8లక్షల నోట్‌బుక్కులు అవసరం

విద్యాశాఖ చెబుతున్న లెక్కల ప్రకారం ఈ విద్యా సంవత్సరానికి గాను జిల్లాలో 8లక్షల నోటు బుక్కులు అవసరమైతే కేవలం 25 శాతం మాత్రమే జిల్లా కేంద్రానికి చేరాయి. వాటిని మండలాల్లోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా సరఫరా చేశారు. కొన్ని తరగతుల విద్యార్థులకు ఒక్కో నోటుబుక్కును అందించగా కొందరికి రెండు, మూడు నోటుబుక్కులను పంపిణీ చేశారు. పూర్తిస్థాయిలో నోటుబుక్కుల సరఫరా చేయకపోవడంతో పంపిణీ అరకొరగానే సాగింది. ఇప్పటికే తరగతులు మొదలైనా నోటు బుక్కుల పంపిణీ అరకొరగానే ఉండటంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పూర్తి స్థాయిలో నోటు బుక్కులను పంపిణీ చేయాలని పలువురు కోరుతున్నారు.

భూమి కబ్జాపై ఫిర్యాదు



రెంజల్(బోధన్): మండలంలోని తాడ్‌బిలోలి పెద్ద చెరువు కింద పేదలకు పంపిణీ చేసిన ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని బాధితులు బుధవారం తహసీల్దార్ రాంచందర్‌కు ఫిర్యాదు చేశారు. ఇద్దరు వ్యక్తులు చుట్టుపక్కల ఉన్న భూములను కబ్జా చేసుకుంటున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు కట్టతో పాటు రోడ్లను ధ్వంసం చేస్తున్నారని, అక్రమంగా మొరం తవ్వకాలను జరిపిస్తున్నారని ఫిర్యాదులో ఆరోపించారు. అధికారులు విచారణ చేపట్టి న్యాయం చేయాలని కోరారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి

తెయూ(డిచ్‌పల్లి): గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు డిమాండ్ చేశారు. బుధవారం తెయూ కళాశాల ఎదుట మోకాళ్లపై నిలుచుకుని నిరసన వ్యక్తం చేశారు.

మహిళ మృతదేహం లభ్యం

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలంలోని తాండూర్ గ్రామశివారులో బుధవారం కుళ్లిపోయిన స్థితిలో ఓ మహిళ మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. గ్రామశివారులోని శ్రీరాంరాజిరెడ్డికి చెందిన పొలంలో మహిళ మృతదేహాన్ని గుర్తించిన గొర్రెల కాపరులు విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. దీంతో వారు ఘటనా స్థలానికి చేరుకొని, విచారణ చేపట్టారు. మృతురాలి చేతికి ఉన్న గాజుల ఆధారంగా తాండూరు గ్రామానికి చెందిన షేరి కిష్టవ్వ(60)గా గుర్తించారు. మతిస్థిమితం సరిగా లేని కిష్టవ్వ ఈ నెల 7న ఇంటి నుంచి బయటకు వెళ్లి, తిరిగిరాలేదు. మృతురాలి బావ చేరి బాలయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మతిస్థిమితం సరిగాలేని కిష్టవ్వ ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందినట్లుగా పోలీసులు భావిస్తున్నారు.

అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో చెక్‌పోస్టుల ఏర్పాటు

రెంజల్(బోధన్): అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేయాలని పోలీసులు నిర్ణయించారు. ఈమేరకు బుధవారం మహారాష్ట్రలోని ధర్మాబాద్ వద్ద, జిల్లాలోని కందకుర్తి వద్ద బోధన్ సర్కిల్ పోలీసులు అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రెంజల్ స్టేషన్‌లో బోధన్ ఏసీపీ కిరణ్‌కుమార్, ధర్మాబాద్ ఏసీపీలు సమావేశమై చర్చించారు. చెక్‌పోస్టులలో 24 గంటల పాటు నిఘా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. బక్రీద్ పండుగతో పాటు వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పశువుల అక్రమ రవాణా, మద్యం సరఫరా వంటి వాటిపై ప్రత్యేక దృష్టిసారించాలని చర్చించుకున్నారు. కందకుర్తితో పాటు సరిహద్దున గల మహారాష్ట్రలోని గ్రామాలను సందర్శించారు. బోధన్ ఏసీపీ కిరణ్‌కుమార్, రూరల్ సీఐ శ్రీనివాస్ రాజ్, రెంజల్ ఎస్సై సాయన్న, రూరల్ ఎస్సై సందీప్‌తో పాటు ధర్మాబాద్ ఎస్‌డీపీవో సంపత్, పోలీస్ ఇన్‌స్పెక్టర్ అభిషేక్ సిండే పాల్గొన్నారు.



ధర్మాబాద్ ఠాణాలో సమావేశమైన ఇరు రాష్ట్రాల పోలీసులు

రుద్రూర్: బోధన్ ఏసీపీ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో రుద్రూర్ సీఐ జాన్‌రెడ్డి, కోటగిరి ఎస్సై మచ్చేందర్ రెడ్డి బుధవారం దెగ్లూర్ వెళ్లి అక్కడి ఎస్‌డీపీవో దేశ్ ముఖ్‌తో సమావేశమయ్యారు. ఆవుల అక్రమ రవాణా, మద్యం రవాణా తదితర అంశాలపై చర్చించారు.

10 తరగతులు.. ఇద్దరే టీచర్లు

- ఇదీ పిట్లం ఉర్దూ హైస్కూల్ దుస్థితి
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

పిట్లం(జుక్కల్): మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు కొనసాగుతున్నాయి. ఈ బడిలో మొత్తం 140 మంది విద్యార్థులు ఉండగా.. ఇద్దరు టీచర్లతోనే బోధన సాగిస్తున్నారు. ఒకరు మెటర్నిటీ లీవ్‌లో ఉన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు.

2008లో ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్..

పిట్లంలోని ఉర్దూ మీడియం పాఠశాల 2008లో ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ అయ్యింది. అప్పటి నుంచి నేటి వరకు పాఠశాలలో పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించలేదు. ప్రతి సంవత్సరం ఇద్దరు లేదా ముగ్గురు టీచర్లు, విద్యా వలంటీర్లతోనే విద్యా బోధన చేస్తున్నారు. గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు సమస్యను పలుమార్లు ఎంఈవో, డీఈవోల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు. దీంతో విద్యార్థులకు సరైన విద్య అందకపోవడంతో ప్రతి సంవత్సరం విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తోపాటు, విద్యార్థుల సంఖ్య తగ్గుతూ వస్తోంది. 2016లో 280కి పైగా ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రస్తుతం 140కి చేరింది. పాఠశాలలో సరిపడ టీచర్లను నియమించకపోతే విద్యార్థుల సంఖ్య మరింత తగ్గే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాలకు సరిపడా ఉపాధ్యాయులను నియమించి, మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

ఉపాధ్యాయులను నియమించాలి



ఉర్దూ మీడియం పాఠశాలలో టీచర్‌లను నియమించాలని, ఇదివరకు మండల విద్యాధికారి, జిల్లా విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లాం. ఉన్న ఇద్దరు టీచర్లకు 10 తరగతులను బోధించడం చాలా కష్టంగా ఉంది. సంబంధిత అధికారులు స్పందించి పాఠశాలకు అవసరం ఉన్న టీచర్‌లను నియమిస్తే బాగుంటుంది.

–మహ్మద్ షఫీ, పాఠశాల చైర్మన్, పిట్లం



పిట్లం ఉర్దూ మీడియం పాఠశాలలో ఐదు తరగతుల విద్యార్థులకు ఒకే దగ్గర బోధిస్తున్న టీచర్

వంతెన నిర్మాణంలో నాణ్యతాలోపం

- రూ.60లక్షల నిధులతో తిమ్మాపూర్ శివారులో కొనసాగుతున్న పనులు
- నాణ్యత లేని ఇసుక వినియోగంపై గ్రామాభివృద్ధి కమిటీ ఆందోళన

మోర్తాడ్(బాల్కొండ): ఎంతోకాలం మనుగడ సాగించాల్సిన వంతెన నిర్మాణంలో నాణ్యత లోపించడంపై మండలంలోని తిమ్మాపూర్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు బుధవారం ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయరహదారి నుంచి తిమ్మాపూర్‌కు వెళ్లే మార్గంలో రూ.60లక్షలతో వంతెన నిర్మాణ పనులను ఇటీవల ఆర్అండ్‌బీ శాఖ ప్రారంభించింది. ఈ వంతెన నిర్మాణానికి అవసరమైన ఇసుకను వాగు నుంచి కాకుండా ఒర్రెల నుంచి తరలించారని గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు మంగళవారం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒర్రెల నుంచి తరలించిన ఇసుకలో మొరం శాతం ఎక్కువగా ఉండటం దీనితో వంతెన నిర్మిస్తే భవిష్యత్తులో కూలిపోవడం ఖాయమని గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు స్పష్టం చేస్తున్నారు. వంతెన నిర్మాణం విషయంలో ఆర్అండ్‌బీ శాఖ నాణ్యతా ప్రమాణాలు పాటించాలని లేకుంటే ఆందోళన తీవ్రం చేస్తామని వీడీసీ సభ్యులు హెచ్చరించారు. కాంట్రాక్టు పొందిన వ్యక్తి నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల భవిష్యత్తులో వంతెన కుప్పకూలిపోతుందని వీడీసీ సందేహం వ్యక్తం చేసింది. సాధారణ పనులకు ఒర్రెల ఇసుక వినియోగించినా ఎలాంటి ఇబ్బంది ఉండేది కాదని వంతెనలకు మాత్రం నాణ్యమైన ఇసుక వినియోగించాలని వీడీసీ సభ్యులు సూచించారు. దీనిపై ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వీడీసీ సభ్యులు కోరుతున్నారు.



తిమ్మాపూర్ శివారులో కొనసాగుతున్న వంతెన నిర్మాణ పనులు

ఫ్లెక్సీల తొలగింపు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని బాడ్సి గ్రామంలో ఎమ్మెల్యే బాజిరెడ్డిని హామీలు ప్రశ్నిస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను బుధవారం తొలగించారు. బాడ్సి, సింగంపల్లి గ్రామాభివృద్ధి కమిటీలు ప్రత్యేకంగా సమావేశమై ఫ్లెక్సీలు తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఎమ్మెల్యే దృష్టిలో తమ గ్రామాలపై వ్యతిరేక భావన కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో ఫ్లెక్సీలు తొలగించినట్లు విశ్వసనీయ సమాచారం.

క్రైం కార్నర్

గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధురాలి మృతి

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని పద్మాజివాడి చౌరస్తా సమీపంలో 44వ జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి ఓ వృద్ధురాలిని నిజామాబాద్ వైపునకు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా.. తాడ్వాయి మండలం కన్కల్ గ్రామానికి చెందిన చాకలి రామవ్వ(70)కు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. వీరికి పెళ్లిళ్లు చేసింది. కాగా గత సంవత్సరం నుంచి రామవ్వ మానసికస్థితి బాగలేనందున ఆస్పత్రిలో చూపించినా, నయం కాలేదు. ఆమె కూతుళ్ల వద్దకు కాలినడకనే వెళ్లి వస్తుండేది. ఈ క్రమంలో పద్మాజివాడి గ్రామం వైపు రోడ్డు వెంబడి మంగళవారం రాత్రి నడుచుకుంటు వెళ్తుండగా.. వెనక నుంచి గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రాజేశ్ తెలిపారు.

ఆరోగ్యం క్షీణించి ఒకరు..

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌లోని రాజారాం నగర్ కాలనీకి చెందిన అమీర్ బీన్ మహమ్మద్(35) అనే వ్యక్తి ఆరోగ్యం క్షీణించి మృతిచెందినట్లు ఎస్‌హెచ్‌వో సురేష్‌బాబు తెలిపారు. పట్టణంలోని రాజారాం నగర్ శివారులో నిజాంసాగర్ కెనాల్ కల్వర్టు కింద మహమ్మద్ మృతదేహం బుధవారం కుళ్లిపోయిన స్థితిలో లభించింది. భార్యతో విడాకులు కావడంతో మహమ్మద్ మానసికంగా బాధపడుతూ భిక్షాటన చేసుకుంటు బయట తిరుగుతుండే వాడు. ఆహారం సరిగా తీసుకోకపోవడంతో ఆరోగ్యం క్షీణించి మృతి చెందాడని పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో పేర్కొన్నారు.

చేపలు పట్టేందుకు వెళ్లి ఒకరు..



శంకరయ్య (ఫైల్)

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): చేపలు పట్టేందుకు వెళ్లిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు నీటమునిగి మృతిచెందిన ఘటన మండలంలోని జప్తిజాన్కంపల్లిలో బుధవారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా.. జప్తిజాన్కంపల్లి గ్రామానికి చెందిన కొరబోయిన శంకరయ్య (40) వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తూ, అప్పుడప్పుడు చేపలు పట్టేవాడు. ఈక్రమంలో శంకరయ్య మంగళవారం సాయంత్రం చేపలు పట్టేందుకు గ్రామశివారులోని మల్లాది చెరువుకు వెళ్లాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు అతని కోసం గాలించగా చెరువు ఒడ్డున బట్టలు కనిపించాయి. దీంతో అనుమానం వచ్చిన కుటుంబసభ్యులు బుధవారం ఉదయం నుంచి చెరువులో గాలించగా సాయంత్రం శంకరయ్య మృతదేహం బయటపడింది. మృతుడి భార్య విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

యువతి అదృశ్యం

ధర్పల్లి: మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందిన బొబ్బిలి చందన అనే యువతి అదృశ్యమైనట్లు ఎస్సై వంశీకృష్ణారెడ్డి బుధవారం తెలిపారు. చందన మంగళవారం మధ్యాహ్నం పక్కింటికి వెళ్తానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లింది. ఇప్పటికీ తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు ఎంత వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో యువతి తండ్రి బొబ్బిలి గంగారం పోలీసులకు ఫిర్యాదు చేయగా, మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై వంశీకృష్ణారెడ్డి తెలిపారు.

కలకలం రేపిన ‘ గోనెసంచి మూట’



నవీపేట: మండల కేంద్రం శివారులోని చెరువు సమీపంలో గోనె సంచి మూట బుధవారం కలకలం రేపింది. మూటలో మృతదేహం ఉందని అనుమానించిన గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే వారు పోలీసులకు సమాచారమిచ్చారు. సీఐ రాజారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఘటన స్థలానికి హుటాహుటిన చేరుకున్నారు. గోనె సంచి మూటను తెరువగా అందులో కుక్క మృతదేహం కనిపించింది. దీంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఎవరో కావాలనే ఇలా చేశారని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు.

రాంగ్‌రూట్‌లో వచ్చిన ఇద్దరిపై కేసు నమోదు

ఖలీల్‌వాడి: నగరంలోని అర్సపల్లి చౌరస్తా వద్ద రాంగ్‌రూట్‌లో వచ్చిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఆరోటౌన్ ఎస్సై సాయికుమార్‌గౌడ్ బుధవారం తెలిపారు. చౌరస్తా వద్ద స్పెషల్ డ్రైవ్ నిర్వహించగా రాంగ్‌రూట్‌లో వచ్చిన సీఎం రోడ్డుకు చెందిన మహమ్మద్ అసద్, గజానంద్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

భార్యపై దాడిచేసిన వ్యక్తిపై..

సిరికొండ: భార్యపై అనుమానంతో కత్తితో దాడి చేసి పొడిచిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నర్సింలు బుధవారం తెలిపారు. మండల కేంద్రానికి చెందిన మందుల సురేష్ అనే వ్యక్తి తన భార్య రాధపై కత్తితో దాడి చేసి పొడిచాడు. దీంతో ఆమె జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో ఒకరి ఆత్మహత్య

బీబీపేట: ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని ఉప్పర్‌పల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై సాయికుమార్ తెలిపిన వివరాలు ఇలా.. గ్రామానికి చెందిన బైండ్ల చంద్రం(40) అనే వ్యక్తి తనకున్న పది గుంటల వ్యవసాయ భూమిని అమ్మి ఇద్దరు కూతుళ్ల పెళ్లిళ్లు చేశాడు. అయినప్పటికీ కొంత వరకు అప్పులు కాగా, వాటిని తీర్చలేకపోయాడు. దీంతో గత కొన్ని రోజులుగా ఆర్థిక ఇబ్బందులతో మద్యానికి బానిసై గ్రామ శివారులో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య మహేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వ్యాపారంలో నష్టపోయి యువకుడు..

ఖలీల్‌వాడి: నగరంలోని ఓ యువకుడు వ్యాపారంలో పెట్టుబడి పెట్టి నష్టపోవడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మూడోటౌన్ ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా.. నగరంలోని దుబ్బ ఏరియాకి చెందిన కదం పవన్(24) ఇటీవల పవన్ బైక్ సర్వీస్ పాయింట్‌లో పెట్టుబడి పెట్టారు. కానీ వ్యాపారంలో లాస్ రావడంతో తీవ్ర మనస్తాపం చెందాడు. దీంతో బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి గంగాధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అప్పుల బాధతోనే మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్మహత్య

భిక్కనూరు: అప్పుల బాధ భరించలేకనే భిక్కనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ భగవంత్‌రెడ్డి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఆనంద్‌గౌడ్ బుధవారం తెలిపారు. భగవంత్‌రెడ్డి వ్యవసాయం సాగు కోసం బోర్లు వేయడంతోపాటు పంటలు సరిగా పండకపోవడంతో అప్పులు చేశాడు. ఈ అప్పులు ఎలా చెల్లించాలో తెలియన తరచు మదనపడేవాడు. అప్పులు తీర్చే దారి కనబడక జీవితంపై విరక్తి చెంది మంగళవారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడి భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వివరించారు.

రూ.లక్షతో ఉడాయించిన నకిలీ పోలీసు

బాల్కొండ: మెండోరా మండలం బుస్సాపూర్ శివారులో జాతీయ రహదారిపై బైక్‌పై వెళ్తున్న ఓ వ్యక్తిని ఆపి కాగితాలు చూపించాలంటూ, అతడి వద్ద ఉన్న లక్ష రూపాయాలతో ఉడాయించాడు ఓ నకిలీ పోలీసు. బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా.. ముప్కాల్ మండలం నల్లూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి కొలిప్యాక్ మల్లయ్య మంగళవారం మధ్యాహ్నం మెండోరా మండలంలోని పోచంపాడ్ వద్ద గల ఎస్‌బీఐ బ్యాంకు నుంచి లక్ష రూపాయాలు విత్‌డ్రా చేసుకుని బైక్‌పై తిరిగి స్వగ్రామానికి బయలుదేరాడు. బుస్సాపూర్ వద్ద జాతీయ రహదారిపై ఓ నకిలీ పోలీసు అతడి వాహనాన్ని ఆపి హెల్మెట్ లేదంటు బెదిరించి, బండి కాగితాలను చూపాలన్నాడు. అలాగే అతడి వద్ద ఉన్న రూ.లక్ష డబ్బుకు సరైన పత్రాలను, ఆధారాలను ముప్కాల్ పోలీస్ స్టేషన్‌లో చూపించి, నగదును తీసుకుని వెళ్లాలని సూచించి అక్కడి నుంచి పరారయ్యాడు. దీంతో బాధితుడు వెంటనే ముప్కాల్ పోలీస్ స్టేషన్ వెళ్లగా మోసపోయినట్లు తెలిసింది. వెంటనే మంగళవారం రాత్రికి మెండోరా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్సై శ్రీనివాస్‌యాదవ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనుమానితుల వద్ద ఎవరు బైక్‌లను ఆపవద్దన్నారు. పోలీసులు ఒంటరిగా వాహనాలను ఆపరన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సూచించారు.

రెండు బైక్‌లు ఢీ: ఇద్దరికి గాయాలు

ఎల్లారెడ్డి: మండలంలోని సబ్దల్‌పూర్ శివారులో రెండు బైకులు ఢీకొనడంతో ఇరువురికి గాయాలైనట్లు స్థానికులు బుధవారం తెలిపారు. మండలంలోని మల్లయ్యపల్లి గ్రామానికి చెందిన పైతరి మల్లేష్ బైక్‌పై ఎల్లారెడ్డి నుంచి మల్లయ్యపల్లికి బయలుదేరాడు. అలాగే ఎల్లారెడ్డికి చెందిన అతినారపు సాయిలు పోచారం నుంచి ఎల్లారెడ్డికి బైక్‌పై బయలుదేరాడు. సబ్దల్‌పూర్ గ్రామ శివారులో బుధవారం రాత్రి ఎదురెదురుగా వస్తున్న ఇరువురి బైక్‌లు ఢీకొనడంతో ఇద్దరు గాయపడ్డారు. స్థానికులు వారిని ఎల్లారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మల్లేష్ తలకు, ముక్కుకు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్‌కు రిఫర్ చేయగా, సాయిలుకు కాలు విరిగినట్లు వైద్యులు తెలిపారు.

క్లుప్తంగా

బుక్స్, యూనిఫామ్స్ విక్రయించే బడులపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్అర్బన్: బుక్స్, యూనిఫామ్స్ విక్రయించే ప్రయివేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు బుధవారం డీఈవో దుర్గాప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ.. నగరంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పలు ప్రయివేట్ బడుల్లో బుక్స్, యూనిఫామ్స్‌ను విక్రయిస్తూ, డొనేషన్ ఫీజులను ఇష్టారాజ్యంగ వసూలు చేస్తున్నారన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేక దృష్టిపెట్టి నిబంధలను ఉల్లంఘించే ప్రయివేటు విద్యాంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు గణేష్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్న పాఠశాల ఎదుట బుధవారం విద్యార్థి సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. పాఠశాలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలి

సుభాష్‌నగర్: విద్యాశాఖలో అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి రాజన్న డిమాండ్‌చేశారు. ఈమేరకు బుధవారం కలెక్టరేట్ ఏఓ ప్రశాంత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. రాజన్న మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా డిప్యూటేషన్లు ఇస్తున్నారని, ఇందుకు సంబంధించిన ఫోన్ సంభాషణలు వాట్సాప్‌లో వైరల్ అవుతోందని పేర్కొన్నారు. వెంటనే ఈ ఘటనపై విచారణ జరిపించి, అక్రమాలకు కారకులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. నాయకులు శంతన్ తదితరులు పాల్గొన్నారు.

తెయూ సమస్యలను పరిష్కరించాలి



తెయూ(డిచ్‌పల్లి): తెయూలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, అకడమిక్ వాతావరణాన్ని పెంపొందించే వీసీని నియమించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం వారు తెయూ పరిపాలనా భవనం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. లంచం తీసుకుంటూ పట్టుపడ్డ వీసీ జైలు పాలయ్యాడన్నారు. వీసీ అవినీతికి సహకరించిన వారిని శాశ్వతంగా ఉద్యోగాల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. వర్సిటీలో బోధనను మెరుగుపరచాలని, పీజీ సీట్లు మొత్తం భర్తీ చేయాలన్నారు. నాయకులు సంతోష్, జయంతి, లక్ష్మీనారాయణ, గంగాధర్, అక్షయ్, యశ్వంత్, శివసాయి, ఆకాష్, అశ్విత్, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత

- స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి
- తిమ్మాపూర్ తితిదేలో ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవం




ఆలయంలో సుదర్శన యాగం నిర్వహిస్తున్న స్పీకర్ దంపతులు.. మాట్లాడుతున్న స్పీకర్ పోచారం

బాన్సువాడ: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం బీర్కూ ర్ మండలం తిమ్మాపూర్ తిరుమల తిరుపతి దేవస్థానంలో ఆధ్యాత్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గుడిమెట్ పీఠాధిపతి మహాదేవ్ మహారాజ్, కలెక్టర్ జితేష్ వి పాటిల్‌తో కలిసి స్పీకర్ దంపతులు సుదర్శన యాగం నిర్వ హించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. పవిత్రత కలగాలంటే ఆలయాల శోభ పెరగాలని అన్నారు. రూ.1200 కోట్ల ప్రభుత్వ నిధులతో యా దాద్రి ఆలయాన్ని నిర్మించామని అన్నారు. కులం, మతం ఏదైనా సంస్కారం ప్రధానమని, మనిషిలో మంచి నడవడిక రావాలంటే ఆధ్యాత్మికం చాల అవసరమని అన్నారు. తెలంగాణ వస్తే ఏమి వస్తదని అన్న వారికి దశాబ్ది ఉత్సవాలే జవాబు అని అన్నా రు. తెలంగాణ ఈరోజు దేశానికి ఆదర్శంగా ఉన్నదని, ఇతర రాష్ట్రాల ప్రజలు మన దగ్గరకు వచ్చి చూ సి నేర్చుకుని వెళ్తున్నారన్నారు. 2015లో తిమ్మాపూర్‌లో వెంకటేశ్వర స్వామి ఆలయానికి సీఎం వచ్చినప్పుడు ఆయనకు పరిసరాలు నచ్చి ఆలయ విస్తరణ, వసతులకు ఇప్పటి వరకు రూ.30 కోట్లు మంజూరు చేశారని అన్నారు. 2014 నుంచి బాన్సువాడ నియోజకవర్గంలో దేవాలయాలు, మందిరాల అభివృద్ధికి దేవాదాయ శాఖ, స్పెషల్ డెవలప్‌మెంట్ నిధుల ద్వారా రూ.150 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. గతంలో అర్చకులకు రూ. 2 వేలు ఇస్తే సీఎం కేసీఆర్ రూ.10 వేలు ఇస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో 90దేవాలయాల్లోని అర్చకులకు వేతనాలు అందుతున్నాయని అన్నారు. ఆర్డీవో రాజాగౌడ్, శంభూరెడ్డి, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

10 తరగతులు.. ఇద్దరే టీచర్లు

- ఇదీ పిట్లం ఉర్దూ హైస్కూల్ దుస్థితి
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

పిట్లం(జుక్కల్): మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు కొనసాగుతున్నాయి. ఈ బడిలో మొత్తం 140 మంది విద్యార్థులు ఉండగా.. ఇద్దరు టీచర్లతోనే బోధన సాగిస్తున్నారు. ఒకరు మెటర్నిటీ లీవ్‌లో ఉన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు.

2008లో ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్..

పిట్లంలోని ఉర్దూ మీడియం పాఠశాల 2008లో ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ అయ్యింది. అప్పటి నుంచి నేటి వరకు పాఠశాలలో పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించలేదు. ప్రతి సంవత్సరం ఇద్దరు లేదా ముగ్గురు టీచర్లు, విద్యా వలంటీర్‌లతోనే విద్యా బోధన చేస్తున్నారు. గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు సమస్యను పలుమార్లు ఎంఈవో, డీఈవోల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు. దీంతో విద్యార్థులకు సరైన విద్య అందకపోవడంతో ప్రతి సంవత్సరం విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తోపాటు, విద్యార్థుల సంఖ్య తగ్గుతూ వస్తోంది. 2016లో 280కి పైగా ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రస్తుతం 140కి చేరింది. పాఠశాలలో సరిపడ టీచర్లను నియమించకపోతే విద్యార్థుల సంఖ్య మరింత తగ్గే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాలకు సరిపడా ఉపాధ్యాయులను నియమించి, మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

ఉపాధ్యాయులను నియమించాలి



ఉర్దూ మీడియం పాఠశాలలో టీచర్‌లను నియమించాలని, ఇది వరకు మండల విద్యాధికారి, జిల్లా విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లాం. ఉన్న ఇద్దరు టీచర్లకు 10 తరగతులను బోధించడం చాలా కష్టంగా ఉంది. సంబంధిత అధికారులు స్పందించి పాఠశాలకు అవసరం ఉన్న టీచర్‌లను నియమిస్తే బాగుంటుంది.

–మహ్మద్ షఫీ, పాఠశాల చైర్మన్, పిట్లం



పిట్లం ఉర్దూ మీడియం పాఠశాలలో ఐదు తరగతుల విద్యార్థులకు ఒకే దగ్గర బోధిస్తున్న టీచర్

నోట్‌బుక్కుల పంపిణీ అంతంతే..

- ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు ఉచితంగా అందిస్తామని ప్రభుత్వ ప్రకటన
- ఇప్పటి వరకు జిల్లాలో 25శాతం మాత్రమే సరఫరా



మోర్తాడ్‌లో నోటుబుక్కులను పంపిణీ చేస్తున్న ఎంపీపీ, సర్పంచ్ తదితరులు (ఫైల్)

మోర్తాడ్(బాల్కొండ): కమ్మర్‌పల్లి మండలంలోని హాసకొత్తూర్ ఉన్నత పాఠశాలలో 150 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరికి 1,300ల నోటు బుక్కులు అవసరం అని ఉపాధ్యాయులు విద్యాశాఖకు ఇండెంట్ అందించారు. కానీ ఇప్పటివరకు కేవలం 300ల నోటుబుక్కులు మాత్రమే సరఫరా కావడంతో విద్యార్థులకు రెండు, మూడు నోటుబుక్కులు మాత్రమే పంపిణీ చేశారు. దీంతో వారికి సరిపోక ఇబ్బందులు పడుతున్నారు. ఇది జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు ఎదురైన ప్రధాన సమస్య. 2023–24 విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు నోటు బుక్కులను కూడా ఉచితంగానే పంపిణీ చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది. విద్యాహక్కు చట్టం ప్రకారం నోటుబుక్కులను ఉచితంగానే పంపిణి చేయాల్సి ఉన్నా విద్యాశాఖ అలసత్వంతో వాయిదాపడుతూ వచ్చింది.

జిల్లాకు 8లక్షల నోట్‌బుక్కులు అవసరం

విద్యాశాఖ చెబుతున్న లెక్కల ప్రకారం ఈ విద్యా సంవత్సరానికి గాను జిల్లాలో 8లక్షల నోటు బుక్కులు అవసరమైతే కేవలం 25 శాతం మాత్రమే జిల్లా కేంద్రానికి చేరాయి. వాటిని మండలాల్లోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా సరఫరా చేశారు. కొన్ని తరగతుల విద్యార్థులకు ఒక్కో నోటుబుక్కును అందించగా కొందరికి రెండు, మూడు నోటుబుక్కులను పంపిణీ చేశారు. పూర్తిస్థాయిలో నోటుబుక్కుల సరఫరా చేయకపోవడంతో పంపిణీ అరకొరగానే సాగింది. ఇప్పటికే తరగతులు మొదలైనా నోటు బుక్కుల పంపిణీ అరకొరగానే ఉండటంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పూర్తి స్థాయిలో నోటు బుక్కులను పంపిణీ చేయాలని పలువురు కోరుతున్నారు.

భూమి కబ్జాపై ఫిర్యాదు



రెంజల్(బోధన్): మండలంలోని తాడ్‌బిలోలి పెద్ద చెరువు కింద పేదలకు పంపిణీ చేసిన ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని బాధితులు బుధవారం తహసీల్దార్ రాంచందర్‌కు ఫిర్యాదు చేశారు. ఇద్దరు వ్యక్తులు చుట్టుపక్కల ఉన్న భూములను కబ్జా చేసుకుంటున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు కట్టతో పాటు రోడ్లను ధ్వంసం చేస్తున్నారని, అక్రమంగా మొరం తవ్వకాలను జరిపిస్తున్నారని ఫిర్యాదులో ఆరోపించారు. అధికారులు విచారణ చేపట్టి న్యాయం చేయాలని కోరారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి

తెయూ(డిచ్‌పల్లి): గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు డిమాండ్ చేశారు. బుధవారం తెయూ కళాశాల ఎదుట మోకాళ్లపై నిలుచుకుని నిరసన వ్యక్తం చేశారు.

మహిళ మృతదేహం లభ్యం

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలంలోని తాండూర్ గ్రామశివారులో బుధవారం కుళ్లిపోయిన స్థితిలో ఓ మహిళ మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. గ్రామశివారులోని శ్రీరాంరాజిరెడ్డికి చెందిన పొలంలో మహిళ మృతదేహాన్ని గుర్తించిన గొర్రెల కాపరులు విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. దీంతో వారు ఘటనా స్థలానికి చేరుకొని, విచారణ చేపట్టారు. మృతురాలి చేతికి ఉన్న గాజుల ఆధారంగా తాండూరు గ్రామానికి చెందిన షేరి కిష్టవ్వ(60)గా గుర్తించారు. మతిస్థిమితం సరిగా లేని కిష్టవ్వ ఈ నెల 7న ఇంటి నుంచి బయటకు వెళ్లి, తిరిగిరాలేదు. మృతురాలి బావ చేరి బాలయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మతిస్థిమితం సరిగాలేని కిష్టవ్వ ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందినట్లుగా పోలీసులు భావిస్తున్నారు.

అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో చెక్‌పోస్టుల ఏర్పాటు



ధర్మాబాద్ ఠాణాలో సమావేశమైన ఇరు రాష్ట్రాల పోలీసులు

రెంజల్(బోధన్): అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేయాలని పోలీసులు నిర్ణయించారు. ఈమేరకు బుధవారం మహారాష్ట్రలోని ధర్మాబాద్ వద్ద, జిల్లాలోని కందకుర్తి వద్ద బోధన్ సర్కిల్ పోలీసులు అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రెంజల్ స్టేషన్‌లో బోధన్ ఏసీపీ కిరణ్‌కుమార్, ధర్మాబాద్ ఏసీపీలు సమావేశమై చర్చించారు. చెక్‌పోస్టులలో 24 గంటల పాటు నిఘా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. బక్రీద్ పండుగతో పాటు వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పశువుల అక్రమ రవాణా, మద్యం సరఫరా వంటి వాటిపై ప్రత్యేక దృష్టిసారించాలని చర్చించుకున్నారు. కందకుర్తితో పాటు సరిహద్దున గల మహారాష్ట్రలోని గ్రామాలను సందర్శించారు. బోధన్ ఏసీపీ కిరణ్‌కుమార్, రూరల్ సీఐ శ్రీనివాస్ రాజ్, రెంజల్ ఎస్సై సాయన్న, రూరల్ ఎస్సై సందీప్‌తో పాటు ధర్మాబాద్ ఎస్‌డీపీవో సంపత్, పోలీస్ ఇన్‌స్పెక్టర్ అభిషేక్ సిండే పాల్గొన్నారు.

రుద్రూర్: బోధన్ ఏసీపీ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో రుద్రూర్ సీఐ జాన్‌రెడ్డి, కోటగిరి ఎస్సై మచ్చేందర్ రెడ్డి బుధవారం దెగ్లూర్ వెళ్లి అక్కడి ఎస్‌డీపీవో దేశ్ ముఖ్‌తో సమావేశమయ్యారు. ఆవుల అక్రమ రవాణా, మద్యం రవాణా తదితర అంశాలపై చర్చించారు.

వంతెన నిర్మాణంలో నాణ్యతాలోపం

- రూ.60లక్షల నిధులతో తిమ్మాపూర్ శివారులో కొనసాగుతున్న పనులు
- నాణ్యత లేని ఇసుక వినియోగంపై గ్రామాభివృద్ధి కమిటీ ఆందోళన



తిమ్మాపూర్ శివారులో కొనసాగుతున్న వంతెన నిర్మాణ పనులు

మోర్తాడ్(బాల్కొండ): ఎంతోకాలం మనుగడ సాగించాల్సిన వంతెన నిర్మాణంలో నాణ్యత లోపించడంపై మండలంలోని తిమ్మాపూర్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు బుధవారం ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయరహదారి నుంచి తిమ్మాపూర్‌కు వెళ్లే మార్గంలో రూ.60లక్షలతో వంతెన నిర్మాణ పనులను ఇటీవల ఆర్అండ్‌బీ శాఖ ప్రారంభించింది. ఈ వంతెన నిర్మాణానికి అవసరమైన ఇసుకను వాగు నుంచి కాకుండా ఒర్రెల నుంచి తరలించారని గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు మంగళవారం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒర్రెల నుంచి తరలించిన ఇసుకలో మొరం శాతం ఎక్కువగా ఉండటం దీనితో వంతెన నిర్మిస్తే భవిష్యత్తులో కూలిపోవడం ఖాయమని గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు స్పష్టం చేస్తున్నారు. వంతెన నిర్మాణం విషయంలో ఆర్అండ్‌బీ శాఖ నాణ్యతా ప్రమాణాలు పాటించాలని లేకుంటే ఆందోళన తీవ్రం చేస్తామని వీడీసీ సభ్యులు హెచ్చరించారు. కాంట్రాక్టు పొందిన వ్యక్తి నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల భవిష్యత్తులో వంతెన కుప్పకూలిపోతుందని వీడీసీ సందేహం వ్యక్తం చేసింది. సాధారణ పనులకు ఒర్రెల ఇసుక వినియోగించినా ఎలాంటి ఇబ్బంది ఉండేది కాదని వంతెనలకు మాత్రం నాణ్యమైన ఇసుక వినియోగించాలని వీడీసీ సభ్యులు సూచించారు. దీనిపై ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వీడీసీ సభ్యులు కోరుతున్నారు.

ఫ్లెక్సీల తొలగింపు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని బాడ్సి గ్రామంలో ఎమ్మెల్యే బాజిరెడ్డిని హామీలు ప్రశ్నిస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను బుధవారం తొలగించారు. బాడ్సి, సింగంపల్లి గ్రామాభివృద్ధి కమిటీలు ప్రత్యేకంగా సమావేశమై ఫ్లెక్సీలు తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఎమ్మెల్యే దృష్టిలో తమ గ్రామాలపై వ్యతిరేక భావన కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో ఫ్లెక్సీలు తొలగించినట్లు విశ్వసనీయ సమాచారం.

క్రైం కార్నర్

గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధురాలి మృతి

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని పద్మాజివాడి చౌరస్తా సమీపంలో 44వ జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి ఓ వృద్ధురాలిని నిజామాబాద్ వైపునకు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా.. తాడ్వాయి మండలం కన్కల్ గ్రామానికి చెందిన చాకలి రామవ్వ(70)కు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. వీరికి పెళ్లిళ్లు చేసింది. కాగా గత సంవత్సరం నుంచి రామవ్వ మానసికస్థితి బాగలేనందున ఆస్పత్రిలో చూపించినా, నయం కాలేదు. ఆమె కూతుళ్ల వద్దకు కాలినడకనే వెళ్లి వస్తుండేది. ఈ క్రమంలో పద్మాజివాడి గ్రామం వైపు రోడ్డు వెంబడి మంగళవారం రాత్రి నడుచుకుంటు వెళ్తుండగా.. వెనక నుంచి గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రాజేశ్ తెలిపారు.

ఆరోగ్యం క్షీణించి ఒకరు..

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌లోని రాజారాం నగర్ కాలనీకి చెందిన అమీర్ బీన్ మహమ్మద్(35) అనే వ్యక్తి ఆరోగ్యం క్షీణించి మృతిచెందినట్లు ఎస్‌హెచ్‌వో సురేష్‌బాబు తెలిపారు. పట్టణంలోని రాజారాం నగర్ శివారులో నిజాంసాగర్ కెనాల్ కల్వర్టు కింద మహమ్మద్ మృతదేహం బుధవారం కుళ్లిపోయిన స్థితిలో లభించింది. భార్యతో విడాకులు కావడంతో మహమ్మద్ మానసికంగా బాధపడుతూ భిక్షాటన చేసుకుంటు బయట తిరుగుతుండే వాడు. ఆహారం సరిగా తీసుకోకపోవడంతో ఆరోగ్యం క్షీణించి మృతి చెందాడని పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో పేర్కొన్నారు.

చేపలు పట్టేందుకు వెళ్లి ఒకరు..



శంకరయ్య (ఫైల్)

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): చేపలు పట్టేందుకు వెళ్లిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు నీటమునిగి మృతిచెందిన ఘటన మండలంలోని జప్తిజాన్కంపల్లిలో బుధవారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా.. జప్తిజాన్కంపల్లి గ్రామానికి చెందిన కొరబోయిన శంకరయ్య (40) వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తూ, అప్పుడప్పుడు చేపలు పట్టేవాడు. ఈక్రమంలో శంకరయ్య మంగళవారం సాయంత్రం చేపలు పట్టేందుకు గ్రామశివారులోని మల్లాది చెరువుకు వెళ్లాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు అతని కోసం గాలించగా చెరువు ఒడ్డున బట్టలు కనిపించాయి. దీంతో అనుమానం వచ్చిన కుటుంబసభ్యులు బుధవారం ఉదయం నుంచి చెరువులో గాలించగా సాయంత్రం శంకరయ్య మృతదేహం బయటపడింది. మృతుడి భార్య విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

యువతి అదృశ్యం

ధర్పల్లి: మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందిన బొబ్బిలి చందన అనే యువతి అదృశ్యమైనట్లు ఎస్సై వంశీకృష్ణారెడ్డి బుధవారం తెలిపారు. చందన మంగళవారం మధ్యాహ్నం పక్కింటికి వెళ్తానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లింది. ఇప్పటికీ తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు ఎంత వెతికనా ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో యువతి తండ్రి బొబ్బిలి గంగారం పోలీసులకు ఫిర్యాదు చేయగా, మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై వంశీకృష్ణారెడ్డి తెలిపారు.

కలకలం రేపిన ‘గోనెసంచి మూట’



నవీపేట: మండల కేంద్రం శివారులోని చెరువు సమీపంలో గోనె సంచి మూట బుధవారం కలకలం రేపింది. మూటలో మృతదేహం ఉందని అనుమానించిన గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే వారు పోలీసులకు సమాచారమిచ్చారు. సీఐ రాజారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఘటన స్థలానికి హుటాహుటిన చేరుకున్నారు. గోనె సంచి మూటను తెరువగా అందులో కుక్క మృతదేహం కనిపించింది. దీంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఎవరో కావాలనే ఇలా చేశారని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు.

రాంగ్‌రూట్‌లో వచ్చిన ఇద్దరిపై కేసు నమోదు

ఖలీల్‌వాడి: నగరంలోని అర్సపల్లి చౌరస్తా వద్ద రాంగ్‌రూట్‌లో వచ్చిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఆరోటౌన్ ఎస్సై సాయికుమార్‌గౌడ్ బుధవారం తెలిపారు. చౌరస్తా వద్ద స్పెషల్ డ్రైవ్ నిర్వహించగా రాంగ్‌రూట్‌లో వచ్చిన సీఎం రోడ్డుకు చెందిన మహమ్మద్ అసద్, గజానంద్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

భార్యపై దాడిచేసిన వ్యక్తిపై..

సిరికొండ: భార్యపై అనుమానంతో కత్తితో దాడి చేసి పొడిచిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నర్సింలు బుధవారం తెలిపారు. మండల కేంద్రానికి చెందిన మందుల సురేష్ అనే వ్యక్తి తన భార్య రాధపై కత్తితో దాడి చేసి పొడిచాడు. దీంతో ఆమె జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో ఒకరి ఆత్మహత్య

బీబీపేట: ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని ఉప్పర్‌పల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై సాయికుమార్ తెలిపిన వివరాలు ఇలా.. గ్రామానికి చెందిన బైండ్ల చంద్రం(40) అనే వ్యక్తి తనకున్న పది గుంటల వ్యవసాయ భూమిని అమ్మి ఇద్దరు కూతుళ్ల పెళ్లిళ్లు చేశాడు. అయినప్పటికీ కొంత వరకు అప్పులు కాగా, వాటిని తీర్చలేకపోయాడు. దీంతో గత కొన్ని రోజులుగా ఆర్థిక ఇబ్బందులతో మద్యానికి బానిసై గ్రామ శివారులో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య మహేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వ్యాపారంలో నష్టపోయి యువకుడు..

ఖలీల్‌వాడి: నగరంలోని ఓ యువకుడు వ్యాపారంలో పెట్టుబడి పెట్టి నష్టపోవడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మూడోటౌన్ ఎస్సై ప్రావణ్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా.. నగరంలోని దుబ్బ ఏరియాకి చెందిన కదం పవన్(24) ఇటీవల పవన్ బైక్ సర్వీస్ పాయింట్‌లో పెట్టుబడి పెట్టారు. కానీ వ్యాపారంలో లాస్ రావడంతో తీవ్ర మనస్తాపం చెందాడు. దీంతో బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి గంగాధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అప్పుల బాధతోనే మార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్మహత్య

భిక్కనూరు: అప్పుల బాధ భరించలేకనే భిక్కనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ భగవంత్‌రెడ్డి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఆనంద్‌గౌడ్ బుధవారం తెలిపారు. భగవంత్‌రెడ్డి వ్యవసాయం సాగు కోసం బోర్లు వేయడంతోపాటు పంటలు సరిగా పండకపోవడంతో అప్పులు చేశాడు. ఈ అప్పులు ఎలా చెల్లించాలో తెలియన తరచు మదనపడేవాడు. అప్పులు తీర్చే దారి కనబడక జీవితంపై విరక్తి చెంది మంగళవారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడి భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వివరించారు.

రూ.లక్షతో ఉడాయించిన నకిలీ పోలీసు

బాల్కొండ: మెండోరా మండలం బుస్సాపూర్ శివారులో జాతీయ రహదారిపై బైక్‌పై వెళ్తున్న ఓ వ్యక్తిని ఆపి కాగితాలు చూపించాలంటూ, అతడి వద్ద ఉన్న లక్ష రూపాయాలతో ఉడాయించాడు ఓ నకిలీ పోలీసు. బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా.. ముప్కాల్ మండలం నల్లూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి కొలిప్యాక్ మల్లయ్య మంగళవారం మధ్యాహ్నం మెండోరా మండలంలోని పోచంపాడ్ వద్ద గల ఎస్‌బీఐ బ్యాంకు నుంచి లక్ష రూపాయాలు విత్‌డ్రా చేసుకుని బైక్‌పై తిరిగి స్వగ్రామానికి బయలుదేరాడు. బుస్సాపూర్ వద్ద జాతీయ రహదారిపై ఓ నకిలీ పోలీసు అతడి వాహనాన్ని ఆపి హెల్మెట్ లేదంటు బెదిరించి, బండి కాగితాలను చూపాలన్నాడు. అలాగే అతడి వద్ద ఉన్న రూ.లక్ష డబ్బుకు సరైన పత్రాలను, ఆధారాలను ముప్కాల్ పోలీస్ స్టేషన్‌లో చూపించి, నగదును తీసుకుని వెళ్లాలని సూచించి అక్కడి నుంచి పరారయ్యాడు. దీంతో బాధితుడు వెంటనే ముప్కాల్ పోలీస్ స్టేషన్ వెళ్లగా మోసపోయినట్లు తెలిసింది. వెంటనే మంగళవారం రాత్రికి మెండోరా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్సై శ్రీనివాస్‌యాదవ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనుమానితుల వద్ద ఎవరు బైక్‌లను ఆపవద్దన్నారు. పోలీసులు ఒంటరిగా వాహనాలను ఆపరన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సూచించారు.

రెండు బైక్‌లు ఢీ: ఇద్దరికి గాయాలు

ఎల్లారెడ్డి: మండలంలోని సబ్దల్‌పూర్ శివారులో రెండు బైకులు ఢీకొనడంతో ఇరువురికి గాయాలైనట్లు స్థానికులు బుధవారం తెలిపారు. మండలంలోని మల్లయ్యపల్లి గ్రామానికి చెందిన పైతరి మల్లేష్ బైక్‌పై ఎల్లారెడ్డి నుంచి మల్లయ్యపల్లికి బయలుదేరాడు. అలాగే ఎల్లారెడ్డికి చెందిన అతినారపు సాయిలు పోచారం నుంచి ఎల్లారెడ్డికి బైక్‌పై బయలుదేరాడు. సబ్దల్‌పూర్ గ్రామ శివారులో బుధవారం రాత్రి ఎదురెదురుగా వస్తున్న ఇరువురి బైక్‌లు ఢీకొనడంతో ఇద్దరు గాయపడ్డారు. స్థానికులు వారిని ఎల్లారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మల్లేష్ తలకు, ముక్కుకు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్‌కు రిఫర్ చేయగా, సాయిలుకు కాలు విరిగినట్లు వైద్యులు తెలిపారు.